ప్రజల మాట ప్రగతి బాట

చెన్నూర్ నియోజకవర్గం



చెన్నూర్ రూరల్ : ప్రచారంలో మాట్లాడుతున్న చెన్నూర్ ఎంపీపీ మంత్రి బాపు



చెన్నూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కోటపల్లి : మల్లంపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు గుగ్లోత్ సమ్మయ్య నాయక్, నాయకులు

# సుపరిపాలన బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- పార్టీ విజయానికి యువకులు కృషి చేయాలి
- చెన్నూర్ నియోజకవర్గ అభ్యర్థి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్
- బీఆర్ఎస్‌లో చేరిన 300 మంది యువకులు

మందమర్రి, నవంబర్ 5: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంతో పాటు సుపరిపాలన బీఆర్ఎస్‌తోనే సాధ్యమని చెన్నూర్ నియోజకవర్గ అభ్యర్థి, ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో గల తన స్వగృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల పరిధిలోని పులిమడుగు, అందుగులపేట, బొక్కలగుట్ట, ఊరు మందమర్రి, నార్లాపూర్ గ్రామాలకు చెందిన సుమారు 300 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరగా వారికి విప్ సుమన్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై యువకులు వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. బీఆర్ఎస్‌లో చేరుతున్న యువకులు, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, భవిష్యత్‌లో వారి అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యువకుల ఉత్సాహం చూస్తుంటే ఈ నెల 30న జరుగనున్న ఎన్నికల్లో గతంకంటే రెట్టింపు మెజార్టీతో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయమని అనిపిస్తుందని పేర్కొన్నారు. చెన్నూర్ నియోజక వర్గంలో గతంలో ఎంతోమంది పాలకులు చేయని అభివృద్ధి తొమ్మిదేండ్లలో జరిగిందని, ఇది చూసే అన్ని వర్గాల ప్రజలు, అన్ని పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. యువత చేతుల్లోనే దేశ, రాష్ట్ర భవిష్యత్ ఆధారపడి ఉందన్నారు. యువకులు ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొని మందమర్రి మండలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలని సూచించారు.

**ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి**

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 7న మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసేందుకు యువజన



మందమర్రి : పార్టీలో చేరిన యువకుడితో విప్ సుమన్ కరచాలనం..

నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, కొత్తగా పార్టీలో చేరిన యువకులు ఇంటింటికీ వెళ్లి సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించి సభకు తరలి రావాలని కోరాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు దేవరనేని సంజీవ రావు, రాజ్‌కుమార్, రవినాయక్, పెంచాల మధు, గౌతమ్, జంపన్న, సుర్మిల్ల శ్రీనివాస్, పోరెడ్డి సంజీవ్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కరోనా కంటే కాంగ్రెస్సే ప్రమాదకరం**
**-చెన్నూర్ ఎంపీపీ మంత్రి బాపు**

చెన్నూర్ రూరల్, నవంబర్ 5: దేశాన్ని వణికించిన కరోనా కంటే అతి ప్రమాదకరమైనదని కాంగ్రెస్ పార్టీ అని చెన్నూర్ ఎంపీపీ మంత్రి బాపు ఆరోపించారు. చెన్నూర్ మండలంలో కొమ్మెర గ్రామంలో ఎంపీపీ ముఖ్య కార్యకర్తలతో ఆదివారం సమావేశమయ్యారు. మందమర్రిలో మంగళవారం సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని గడగడలాడించిన కరోనా కంటే ఇంకా ప్రమాదరకమైన పార్టీ అంటే అది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. 60 ఏండ్లు చెన్నూర్ నియోజకవర్గాన్ని పాలించింది కాంగ్రెస్ పార్టీ అని, ప్రజలకు అవసరమచ్చే ఒక్క అభివృద్ధి పనికూడా చేయకపోవడం సిగ్గుచేటన్నారు. పెద్దపల్లి ఎంపీ వెంకటస్వామి హయాంలో చెన్నూర్ నియోజకవర్గంలో కొడుకు గడ్డం వినోద్ మంత్రిగా, ఎమ్మెల్యేగా పని చేసిన కోటి రూపాయల నిధులు కూడా అభివృద్ధికి తీసుకురాలేదని ఆరోపించారు. పెద్దపల్లి ఎంపీగా వివేక్ వెంకటస్వామి ఉన్నప్పటికీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. చెన్నూర్, బెల్లంపల్లి నియోజక వర్గాల్లో గడ్డం వివేక్, వినోద్ పదవులకు ఆశపడుతున్నారని, వాళ్లను నమ్మే పరిస్థి



భీమారం : బాల్క సుమన్‌కు విరాళం అందిస్తున్న సర్పంచ్ దర్శనాల రమేశ్

తుల్లో ప్రజలు లేరని పేర్కొన్నారు. చెన్నూర్ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన వినోద్ ఇప్పుడు చెన్నూర్‌ను వదిలిపెట్టి బెల్లంపల్లిలో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎందుకు పోటీ చేస్తున్నారు దీనికి వివేక్ సమాధానం చెప్పాలని ఎంపీపీ మంత్రి బాపు వివేక్‌కు సవాల్ విసిరారు. ఆస్తులను కాపాడుకోవడం కోసం పార్టీలను మారుతున్న వినోద్, వివేక్‌లను ప్రజలు నమ్మరని, ఎవరు అభివృద్ధి చేస్తున్నారో వారికి తెలుసన్నారు. గతంలో చెన్నూర్ నియోజకవర్గం ఎలా ఉండే.. రాష్ట్రం ఏర్పాడ్డాక ఎలా ఉందో ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కరోనా సమయంలో ఎంత ఆగమైనమో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అంతకు మించి ఆగమవుతామని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు, నిరుద్యోగులు, ప్రైవేట్ వ్యాపారులంతా రోడ్డు మీద పడతారన్నారు. వ్యవసాయంతో సంతోషంగా బతుకుతున్న కుటుంబాలు పట్టణాలకు వలస వెళ్లే రోజులు వస్తాయని మాట్లాడారు. అభివృద్ధే ధ్యేయంగా శ్రమిస్తున్న కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని, చెన్నూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాటి రవీందర్, గట్టు మొండె గౌడ్, ఒల్లాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటు వేయండి**

చెన్నూర్, నవంబర్ 5: ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి మరోసారి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని పలువురు బీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. చెన్నూర్ పట్టణంలోని 3,9వ వార్డుల్లోని పద్మశాలీ కల్యాణ మండపం ఏరియా, బ్రాహ్మణ వీధి, లైబ్రెరీ ఏరియా, జెండా వాడ, బలిజ వాడ, కాజీపుర, మహంకాళి వాడ, గోదావరి రోడ్డు ఏరియా, బెస్తవాడల్లో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వార్డుల్లోని ఇంటింటికీ వెళ్లి సీఎం కేసీఆర్ ఇప్పటి వరకు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను పంపిణీ చేసి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు దోమకొండ అనిల్, వేల్పుల సుధాకర్, జగన్నాథుల శ్రీను, రేవెల్లి మహేశ్, జోడు శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రుద్రబట్ల సంతోష్, ఖాజా ఖంరొద్దీన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తుల సమ్మయ్య, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్‌గిల్డా, ఖలీల్, అరీఫ్, మేడ సురేశ్‌రెడ్డి, పెండ్యాల లక్ష్మణ్, వేముల మహేందర్, కొండపర్తి వెంకటరాజం, ఎనగందుల ప్రశాంత్, జడల మల్లేశ్, నెన్నల భీమయ్య, తగరం సంపత్, నాయకపు వినయ్, లాపాక నారాయణ, తగరం అశోక్, భూపాల లక్ష్మీనారాయణ, కొప్పుల రవి, ఆంకారి హరిబాబు, నయాబ్, మానిశెట్టి శ్రీనివాస్, తదితరులున్నారు.

**బాల్క సుమన్ గెలుపుతోనే అభివృద్ధి**

కోటపల్లి, నవంబర్ 5 : చెన్నూర్ ఎమ్మెల్యేగా బాల్క సుమన్ గెలుపుతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని మల్లంపేట సర్పంచ్ అక్కల మధూకర్ అన్నారు. కోటపల్లి మండలంలోని మల్లంపేట గ్రామంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్ తరపున ఇంటింటా ప్రచారం చేసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. విప్ బాల్క సుమన్ చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించడంతో పాటు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. మండలంలోని సర్వాయిపేటలో బీఆర్ఎస్వీ నాయకులు గుగ్లోత్ సమ్మయ్య నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లంపేట ఉప సర్పంచ్ రాజ సులోచన, బీఆర్ఎస్ నాయకులు కుమ్మరి రాజేందర్, గుగ్లోత్ బాపు నాయక్, మల్లయ్య, రాజు నాయక్, రాజా బాపు తదితరులు పాల్గొన్నారు.



భీమారం : విప్ సుమన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ముదిరాజ్ కులస్తులు

**బాల్క సుమన్‌కు పోలంపల్లి సర్పంచ్ విరాళం**

భీమారం, నవంబర్ 5 : చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ఎలక్షన్ ప్రచారం కోసం భీమారం మండలంలోని పోలంపల్లి సర్పంచ్ దర్శనాల రమేశ్ రూ. 51 వేలను విప్ సుమన్ ఆదివారం అందించారు. ఈ సందర్భంగా విప్ బాల్క సుమన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీ ఓటు వేసి గెలిపించాలని కోరారు. సర్పంచ్ దర్శనాల రమేశ్‌ను ఆలింగనం చేసుకుని అభినందించారు. సర్పంచ్‌లు ఇలాంటి స్ఫూర్తితో ఉన్నారని ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్, మాజీ జడ్పీటీసీ జర్పుల రాజ్ కుమార్ ఉన్నారు.

**ముదిరాజ్‌లకు అండగా ఉంటా**

ముదిరాజ్‌లకు అండగా ఉంటానని ముదిరాజ్‌లు అధైర్య పడవద్దని చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, విప్ బాల్క సుమన్ సూచించారు. క్యాతన్‌పల్లిలో తమ నివాసంలో ముదిరాజ్‌లు మర్యాద పూర్వకంగా సుమన్ కలిసి మాట్లాడారు. సమస్యలు తీరుస్తానని ఈ 24 రోజులు ఎవరో వచ్చి ఏదో చేప్తే నమ్మవద్దని తెలిపారు. గతంలో కూడా కేసీఆర్ ముదిరాజ్‌లకు అండగా ఉన్నారని తెలిపారు. ముదిరాజ్ కుల పెద్దలు పాల్గొన్నారు.

## బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం

కోటపల్లి, నవంబర్ 5 : కోటపల్లి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ప్రమాదవ శాత్తు వేడి నూనెలో పడి గాయాలై మంచిర్యాల దవాఖానలో చికిత్స పొందుతున్నారు. బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోటపల్లి ఎంపీపీ మంత్రి సురేఖ, వైస్ ఎంపీపీ వాల శ్రీనివాస్ రావులు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మల్లంపేట గ్రామానికి చెందిన కామెర రామయ్య ప్రమాదవశాత్తు కింద పడి గాయాలయ్యాయి. చికిత్స కోసం రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాగం స్వామి పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న ఎంపీపీ మంత్రి సురేఖ

## విస్తృతంగా తనిఖీలు

కోటపల్లి, నవంబర్ 5 : ఎన్నికల నేపథ్యంతో పోలీస్‌లు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. కోటపల్లి, వేమనపల్లి మండలాలు మహారాష్ట్రకు సరిహద్దుగా ఉండగా ఈ రెండు మండలాల పై పోలీస్ నిఘా మరింత పెరిగింది. మహారాష్ట్ర నుండి తెలంగాణకు వస్తున్న ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తూ అనుమానితులను విచారిస్తున్నారు. కోటపల్లి మండంలోని రాపనపల్లి గ్రామం సమీపంలోని అంతరాష్ట్ర చెక్ పోస్టు వద్ద కోటపల్లి ఎస్ఐ సురేశ్ ఆధ్వర్యంలో ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నారు. మద్యం, నగదు సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ వివరించారు.



రాపనపల్లి వద్ద తనిఖీలు చేస్తున్న ఎస్ఐ సురేశ్

## 108 అంబులెన్స్‌లో ప్రసవం

కోటపల్లి, నవంబర్ 5 : కోటపల్లి మండలం సిర్సా గ్రామానికి చెందిన తలండి మమత 108లో ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. మమతకు పురిటి నొప్పులు రావడంతో ఆదివారం సాయంత్రం 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. గ్రామానికి చేరుకొని దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటినొప్పులు తీవ్రమయ్యాయి. ఉన్నతాధికారుల సూచనల మేరకు ప్రసవం చేశారు. 108 ఈఎంటీ షాబాజ్, పైలట్ సతీశ్‌కు మమత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.